**కథ**

# ఓ ప్రేమ భగ్నమైంది. ఎందుకంటే...

**బంధాలు కలిసేదీ విచ్ఛిన్నమయ్యేదీ డబ్బుతోనే. లేని పోని శత్రుత్వాలు తలెత్తేదీ సమసిపోయేదీ డబ్బువల్లే. ఆఖరికి ఓ జంట మధ్య ప్రేమ కలకాలం కొనసాగినా హఠాత్తుగా అంతమైనా అదంతా డబ్బు కారణంగానే! 'రాధిక ప్రేమ' భగ్నమైంది కూడా అందుకే! ఎస్... మనీ బ్రేక్స్ మెనీ స్టోరీస్.. ఎస్పెషల్లీ.. లవ్ స్టోరీస్! అదెలాగంటే...**

★ ★ ★

ఎస్.వి. యూనివర్శిటీ లైబ్రరీకి కొద్ది దూరంలో కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న ఓ బిల్డింగ్‌కి అవతల.. పచ్చగా పూసిన తంగేడు పూల చెట్టు కింద కూర్చుని ఉన్నారా ఇద్దరూ! ఆ జంటకి అంతరాయం కలిగించే వాళ్లెవరూ లేరక్కడ. రారు కూడా!

''చెప్పు! ఏం చేద్దామనుకుంటున్నావ్?'' అడిగిందామె.

అతను మాట్లాడలేదు.

తమ ఇద్దరికీ మధ్య బారెడు దూరం ఉండడం వల్ల, బహుశా అతనికి వినపడలేదేమోనన్న అనుమానం వచ్చిందామెకి. ''విశ్వనాథ్.. నిన్నే'' కొంచెం స్వరం పెంచి పిల్చింది.

ఆ పిలుపు విని మెల్లగా తల పక్కకి తిప్పి చూశాడతను. ఆ చూపుల్లో 'ఏమిటీ?' అన్న ప్రశ్న.

''మన విషయం ఏం చేద్దామనుకుంటున్నావ్?''

''అదే ఆలోచిస్తున్నాను'' అన్నాడతడు.

తెల్లబోయిందామె అతని సమాధానానికి. ''ఇంకా ఆలోచనేనా?'' అడిగింది. ఆ అడగడంలో కొంచెం నిష్ఠూరం, ఇంకొంచెం భీతి.

''ఇలా చటుక్కున నువ్వు చెప్పగానే అలా ఆఘమేఘాల మీద వెళ్లి హడావిడిగా మాట్లాడ్డానికి ఇదేమైనా ఆషామాషీ విషయమా?'' అన్నాడతను.

''నిజమే అనుకో కానీ..'' ఇంకేమనాలో తోచక అర్ధోక్తిలో ఆగిపోయిందామె.

''ఎన్నాళ్లిలా? అంటావు అంతేగా!'' అడిగాడతను.

'అవును' అన్నట్టుగా తలూపింది.

''మన చదువు అయిపోయేంత వరకూ'' గాఢంగా నిట్టూర్చిందామె. ''అది మాత్రం ఇంకెన్నాళ్లు? మహా అయితే ఆర్నెల్లు. అక్కడితో మన పిజి అయిపోతుంది. ఆ తర్వాతయినా దీనికో పరిష్కారం ఆలోచించాలిగా'' నసిగింది.

''అప్పుడు చూద్దాంలే! ఇక ఈ టాపిక్ వదిలేసి మరేదయినా మాట్లాడు'' ఆమె కళ్లలోకి చూస్తూ కొంటెగా అన్నాడతను.

ఆ రొమాంటిక్ లుక్.. ఆమె మనసుని టచ్ చేయలేకపోయింది. ఎందుకో అతను మాట్లాడుతున్న పద్ధతికి ఆమె నోరంతా చేదుగా అయిపోయింది. ''ఎప్పుడో రాబోయే సమస్యకి ఇప్పట్నించే పరిష్కారం ఆలోచించడం విజ్ఞుల లక్షణం'' కొంచెం వాడిగానే అందామె.

ఆ మాట అతనికి ఎక్కడ తగలాలో అక్కడే తగిలింది. కోపంతో మొహం ఎర్రబడింది. దిగ్గున లేచాడు.

అతనికి కోపం వచ్చిందని ఆమెకి అర్థమైంది. అందుకే అతనితోపాటు తనూ లేచింది. ''ఒక్క విషయం విస్సూ..'' పిల్చింది.

ఆ మాట విని వెళ్లబోతున్నవాడల్లా ఒక్క క్షణం ఆగాడతను.

''ఈ రాత్రంతా బాగా ఆలోచించు. ఏ విషయం చెప్పేట్టయితేనే రేపు ఇదే సమయానికి నన్ను కలుసుకో. లేదంటే వద్దు'' ఆఖరి వాక్యం అంటున్నప్పుడు ఆమె గొంతు భయంతో వణికింది. అదయినా క్షణంసేపే. ఆ తర్వాత, నిశ్చేష్టుడై నిలబడిపోయిన అతన్ని అక్కడే వదిలేసి అతనికంటే ముందు తనే వెళ్లిపోయింది.

అది కోపం కాదు, బాధ. ఆరోజు కూడా ఏదీ తేల్చలేదన్న బాధ. కనీసం రేపయినా అతను తనకి అనుకూలంగా మాట్లాడుతాడేమోనన్న ఆశ. ఆ ఆశతోనే ఇష్టంలేకపోయినా కష్టంగా అతన్ని వదిలి తొలిసారిగా ఒంటరిగా అడుగులు ముందుకేసింది రాధిక.

★ ★ ★

''ఇప్పుడు చెప్పు ఏమాలోచించావ్?'' ఎదురుగా కనిపిస్తున్న కపిలతీర్థం జలపాతాన్ని కన్నార్పకుండా చూస్తున్న అతన్ని మెల్లగా అడిగింది రాధిక.

''చాలానే ఆలోచించాను. రాత్రంతా ఆలోచించాను. కానీ ఎంత ఆలోచించినా సమస్య మళ్లీ మొదటికే వచ్చి ఆగుతోంది'' అన్నాడతను.

''అసలేమిటి నీ సమస్య?'' అడిగిందామె.

మాట్లాడలేదతను.

అప్పుడు.. మొట్టమొదటిసారి అతని ప్రే మీద సందేహం కలిగిందామెకి. కానీ ఏదో చె మాట దాటెయ్యాలని అతను ఎందుకంత ప్రయత్నిస్తున్నాడో అది మాత్రం అర్థం కాలేదు. ఆలోచిస్తుంటే ఆవేదన కలిగింది. ఆ క్షణంలో తాడోపేడో తేల్చెయ్యాలన్నంత ఆవేశం వచ్చింది. అయితే ఉద్రేకపడడానికి అది సమయమూ సందర్భమూ కాదన్న ఉద్దేశంతో బలవంతా తనని తాను అదుపు చేసుకుంది. ''మాట్ల డవేం?'' రెట్టించింది.

ఆమె ప్రశ్న అతనికి విసుగు తెప్పించిం చిరాగ్గా చూశాడు ఆమె వైపు. ''మనం ఏడా నుంచీ ప్రేమించుకుంటూనే వున్నాం. ఏ లాభం? ఓ అచ్చటాముచ్చటా లేదు. పార్కులు సినిమాలూ లేవు. కనీసం ఓ చిన్న ముద్దు ఒక్క కౌగిలింత.. ఇవి కూడా లేవు. ఇవే లేకుండా ఏదో ఒక బలహీన క్షణంలో తొందరపడడం లాంటి సంఘటనలు అస్సల్లేవు. ఇవన్నీ ఇన్నాళ్లూ కేవలం ఊహలుగానే ఉండిపోయాయి. అలాంటి మన ప్రేమ గురించి ఇంట్లో వాళ్లకి చెప్పడానికెందుకింత తొందరపడడం? ఆలోచి ఇంత కంగారుపడడం అనవసరమేమో అనిస్తోంది'' ఆవేశంగా అన్నాడతను.

''అంటే? తొందరపడి శారీరకంగా ఏకమైనప్పుడు మాత్రమే చెప్పాలా?'' ఎదురు ప్ర వేసిందామె.

''అవును. అసలు నువ్వెందుకింత తొందరపడుతున్నావో నాకర్థం కావట్లేదు''

''ఎందుకంటే పెద్దవాళ్లని మోసం చెయ్యడం నాకిష్టం లేదు. నన్ను వాళ్లిక్కడికి చదువుకు పంపించారు. కానీ నేను నిన్ను ప్రేమించాను. అందుక్కారణం బహుశా నేను నా వాళ్లందరి దూరంగా వుంటున్నానన్న బాధని మర్చిపోవడం కోసం. ఆరాధనగా నా వైపు చూసే నీ చూపుల్లో ఆత్మీయతకి కదిలిపోయి ఇక్కడ కూడా నాకంటూ ఓ వ్యక్తి, కేవలం నాకోసమే ఉన్నాడన

భావంతో, ధైర్యం కోసం అలా చేసి ఉంటాను. ఏది ఎలా జరిగినా ఇప్పుడు నిన్ను విడిచి నేనుండలేను. నువ్వు నాక్కావాలి. ఇన్నాళ్ల ఈ ప్రేమ తర్వాత నిన్న వదులుకోవడానికి నాకు ధైర్యం సరిపోవడం లేదు. అందుకే ఈ విషయం మా వాళ్లకి త్వరగా చెప్పాలన్నదే నా తాపత్రయం''

''చెప్తావు సరే, ఆ తర్వాత?''

''పెద్దవాళ్లు ఓకే అంటే ఆ తర్వాత పెళ్లే కదా జరిగేది''

''కానీ నాకిప్పుడే పెళ్లి చేసుకోవాలని లేదు. ఉద్యోగం వచ్చాకే అవన్నీ. దానికి కనీసం మూడేళ్లు పడుతుంది'' చెప్పాడతను.

''అంతవరకూ ఆగడానికే కదా మన విషయం పెద్దవాళ్లతో చెప్పమంటున్నది'' అనునయంగా అందామె.

అప్పుడు కూడా సరే అన్లేదు అతడు. అతని ఆలోచన చూసేసరికి ఆమెకి అరికాలి మంట నెత్తికెక్కింది. అతి కష్టంమీద నిగ్రహించుకుంది. ''పోనీ.. ఓ పని చెయ్యగలవా?'' అడిగింది.

''చెప్పు''

''మన విషయం నువ్వు మీవాళ్లతో చెప్పద్దు. నేనూ మావాళ్లతో చెప్పను. ఇద్దరం కలిసి ఎటయినా వెళ్లిపోదాం. ఇప్పుడే కాదు, నువ్వన్నావే ఆ మూడు సంవత్సరాల తర్వాతే. కనీసం అప్పుడయినా అందర్నీ ఎదిరించి నన్ను తీసుకుపోగల ధైర్యం నీకుందా? ఉందంటే చెప్పు. ఈ విషయంలో ఇంక నిన్ను నేను వత్తిడి చెయ్యను'' పళ్ల బిగువున అక్షరం అక్షరం వత్తి పలికినా, ఆమె మాట్లాడిన ప్రతి అక్షరం వెనుకా అణచి పెట్టలేనంత ఆవేశం తొంగి చూస్తూనే వుంది.

అతని దవడ కండరాలు అప్రయత్నంగా బిగుసుకున్నాయి. ఐదు నిమిషాలపాటు అక్కడ పై నుంచి కిందకి దూకుతున్న కపిలతీర్థం జలపాతం తాలూకు శబ్దం తప్ప వాళ్లిద్దరి మధ్యా మాటల్లేవు.

''రేపు నేను ఊరెడుతున్నాను'' ఆరో నిమిషంలో ఆమె పక్క నుంచి పైకి లేస్తూ అన్నాడతను.


''కనీసం నువ్వెక్కిన రైలు గమ్యం చేరేలోగానైనా మన విషయం మీ వాళ్లతో మాట్లాడాలా వద్దా అనే విషయంలో ఓ నిర్ణయానికిరా'' ఆఖరి మాటగా అందామె.

కసిగా అనిపించిందతనికి. కోపం కూడా వచ్చింది. ''స్పర్శ సామీప్యాన్ని పెంచుతుంది. బంధాన్ని బలోపేతం చేస్తుంది. కానీ నువ్వు.. ఒక్కసారి కూడా నన్ను ముట్టుకోలేదు'' కచ్చగా అన్నాడతను.

ఆ అనడం కూడా 'నీకుగా నువ్వు ఒక్కసారి.. ఒకే ఒక్కసారి నాకు అర్పించుకున్నా మన విషయం మా పెద్దాళ్లతో వెంటనే మాట్లాడి ఉండేవాడిని' అన్న భావం.

విషయం అర్థమయ్యేసరికి ఆమె ముఖం అవమానంతో ఎర్రబడింది. పిచ్చికోపం వచ్చేసిం ఇక ముందూ వెనకా ఆలోచించలేదు. మె మీద అతని పక్కన నడుస్తున్నదల్లా హఠాత్తు రెండు మెట్లు పైకెక్కి, అక్కణ్ణుంచి మెరుపు వెనక్కి తిరిగి కొండకోనల్లోంచి ప్రచండ వేగం దూకే జలపాతంలా అతని మీదికి ఉరికింది.

మొదట ఏం జరుగుతోందో అతనికి అ కాలేదు. క్షణం తర్వాత షాక్‌లోంచి తేరుక జరుగుతున్నదేమిటో గ్రహించి అప్రయత్నం తన రెండు చేతులూ సాచి ఆమెని పొదివి పట్ట



**ఎ.కె.వి.రత్నమాల**

డు. క్షణంలో వెయ్యో వంతు, అతని గిట్లో ఆమె ఇమిడిపోయింది. ఆమె అణువ ువూ అతనికి హత్తుకుంది. అతని శరీరంలోని ాలన్నీ జివ్వుమన్నాయి. జరుగుతున్నది ట్టూ ఉన్నవాళ్లు గమనించి ఇటుచూసే లోపలే మె అతన్నుంచి విడివడి దూరంగా జరిగింది.

నిజంగా ఆ సంఘటనని చూసిన వాళ్లు కూడా ందుకు పరుగెత్తబోయిన ఆమె కాలు మెలిక డి అతని మీద పడితే, అతను రెండు చేతుల్తో మెని పడిపోకుండా పట్టుకున్నట్టుగానే అర్థం సుకున్నారు. అహా.. కాదు.. వాళ్లలా అనుకు లా ఆమే ప్రవర్తించింది.

''మనిద్దరి మధ్యా ఉన్న బంధాన్ని బలపరచడా కి ఈమాత్రం స్పర్శ చాలనుకుంటాను'' అతని క్కన నడుస్తూ మామూలుగా అందామె. ఇంత సి కూడా ఎంతో మామూలుగా మాట్లాడు న్న ఆమెని ఆశ్చర్యపోయి చూశాడతను.

''నేను తల్చుకుంటే ఏమైనా చెయ్యగల్ను. ఆ సేది కూడా ఎంతో తెలివిగా ఎవరికీ అను ానం రాకుండా చెయ్యగల్ను. కానీ చెయ్యను. ప్పానుగా.. పెద్దవాళ్లని మోసం చెయ్యడం ష్టం లేదు. మన ప్రేమ పెళ్లిగా మారే విష ంలో నా ఒక్కదాని తెలివితేటలూ చాలవు. నీ క్తియుక్తులు కూడా తోడయితేనే మన ప్రేమకథ ుభాంతం అవుతుంది'' చెప్పడం ఆపి అతని ుఖంలోకి చూసింది.

అతను వింటున్నాడు.

''ప్లీజ్.. ఐ వాంట్ యూ! విసూ.. నీకోసం, నీ క కోసం ఆశగా ఎదురుచూస్తుంటాను. జీవి ంతం నేను నీతోనే ఉండాలి'' ఆవేశంగా, ఆవే నగా, ఆర్తిగా ఆమె అడుగుతుంటే అతను ఎప్ప ్లాగే మౌనంగా ఉండిపోయాడు. అప్పుడే మొట్ట ుదటిసారిగా అనుమానం వచ్చిందామెకి. ౌనం అర్ధాంగీకారం మాత్రమే కాదు, అవకాశ ాదుల చేతిలో ఆయుధం కూడానేమో అని.

★ ★ ★

''ఆల్ ద బెస్ట్'' అతను తన సీట్లో కూర్చు ్నాక విండో దగ్గరగా వచ్చి చెప్పిం ామె. ''దేనికీ భయపడకు ధైర్యంగా ండు. ముఖ్యంగా మన సంగతి ువాళ్లతో మాట్లాడేటప్పుడు'' ళ్లీ చెప్పింది.

అన్నిటికీ తలూపాడతను.

ఇంతలో రైలు అసహనంగా కూత ట్టింది అచ్చం అతని మనసులోని ావంలా! మెల్లగా ముందుకు కద డం ప్రారంభించింది.. సమాధానం ప్పకుండా కొనసాగే అతని ౌనంలా!

రైలు కనుమరుగయింది. దాంతో పాటు అతనూ! స్టేషన్‌లో ఆమె మాత్రం ఒంట రిగా నిలబడిపోయింది.

★ ★ ★

అదే యూనివర్శిటీ. అదే లైబ్రరీ. దానికి కొంచెం దూరంలో అదే పచ్చపూల చెట్టు.. దాని కింద వాళ్లిద్దరూ!

''ఎలాగో ధైర్యం తెచ్చుకుని మన విషయం మావాళ్లతో మాట్లాడాను'' చెప్పాడతను.

''ఏమన్నారు?'' ఆతృతగా అడిగింది.

ఆమె ప్రశ్నకి సమాధానం చెప్పకుండా ఎటో చూస్తుండిపోయాడతను. సహజంగానే అను మానం వచ్చిందామెకి.


''కాదన్నారా?'' నొసలు ముడేసి అతన్నే సూటిగా చూస్తూ అదోలా అడిగింది.

''అలా అని అన్లేదు'' వెంటనే అన్నాడతను.

''మరి.. ఇంకెలా అన్నారూ?''

''మా బంధువుల్లో ఒకావిడ ఉంది. వరసకి నాకు మేనత్త అవుతుంది. ఆవిడకి ఎప్పట్నించో మా కుటుంబంతో సంబంధం కలుపుకోవాలని ఆశ. అందుకే వాళ్ల అమ్మాయిని నాకిచ్చి చెయ్యా లని ఆరాటపడుతోంది. కట్నం లక్ష దాకా ఇస్తుం దట. ఇతర లాంఛనాలు మరో లక్ష. అటుపైన ఆ అమ్మాయి బి.ఎస్సీ చదివింది. త్వరలో బి.ఎడ్. చేసే ఉద్దేశంలో ఉంది. అదే కనుక పూర్తయితే ఎవర్‌గ్రీన్ జాబ్ టీచర్ అవుతుంది. గవర్నమెంట్ దయితే తిరుగే లేదు. అలా కాకుండా కనీసం ప్రైవేట్‌దయినా ఎంత కాదన్నా నెలొచ్చేసరికి ట్యూషన్స్‌తోసహా ఓ మూడూ నాలుగు వేలు తెస్తుంది. దూరం ఆలోచిస్తే.. ఈ సంబంధం కుదుర్చుకోవడం చాలా మంచిది అని మావాళ్లం టున్నారు'' చెప్పడం ఆపి ఆమె వైపు చూశాడు.

ఆమెకి విషయం అర్థమైంది. అతను బేరానికి దిగాడు. తనకి దీటుగా ఓ పిల్లని పోటీ పెట్టాడు. తనూ బరిలోకి దిగితే ఆ పిల్లని గెలవాలి. అది జరగాలంటే తన వరకూ తను మూడు లక్షలు పాట పాడాలి. అతను ఆలోచిస్తున్నదల్లా కేవలం డబ్బు గురించి. కట్నం, కానుకల రూపంలో, ఉత్తరోత్తరా భార్య సంపాదనరీత్యా రాబోయే సంపద గురించి.




ఓ విధంగా చెప్పాలంటే అతని దృష్టిలో భార్య అంటే నోట్ల కట్టలు ముద్రించే యంత్రం. మనీకి తప్ప మనసుకు విలువనివ్వని అతని పైన, డబ్బు మీదున్న ఆశని చంపుకోమని వత్తిడి తెచ్చే అధి కారం తనకి లేదు. ఒకవేళ అతని షరతులకు ఒడంబడినా, కష్టపడి అతన్ని పెళ్లికి ఒప్పించినా, అటు తర్వాత, అనుక్షణం డబ్బు సంపాదన విష యంలో అతని దగ్గర తన సమర్థతని నిరూపించు కుంటూనే ఉండాలి. ప్రతీ క్షణం పైసకి పైసా పెంచి చూపించాలి. ఆ హడావిడిలో తమ మధ్య ఉండేది మనీ విషయంలో లాభనష్టాలు బేరీజు వేసుకునే వ్యాపారస్తుల సంబంధం అవుతుందే తప్ప మనసుల్ని ముడివేసే ప్రేమబంధం అవదు.

పోనీ అందుకూ రాజీ పడినా అదంతా పరిస్థి తులు అనుకూలించి సవ్యంగా జరిగితేనే. ఎక్కడ ఏమాత్రం పొరపాటు జరిగినా అతని దృష్టిలో తను ఎందుకూ పనికిరానిదైపోతుంది. ఆ తర్వాత అతని కళ్లు సహజంగానే మరో ధనవంతు రాలి కోసం వెతికే ప్రయత్నాలు చేయవచ్చు. కళ్ల ముందున్నది సుడిగుండమని తెలిశాక కూడా మొండిధైర్యంతో వెళ్లి అందులోకి దూకి, ఉక్కిరి బిక్కిరైపోతూ అప్పుడు ఒడ్డుకు రావడానికి ప్రయత్నించేకంటే అసలు నీళ్లలోకి దిగకుండా ఒడ్డు నుంచే వెనక్కి వెళ్లడం మంచి పద్ధతి. ముఖ్యంగా అనుక్షణం మనీ గురించి ఆలోచించే వాడికి ప్రతి క్షణం మనసు గురించి చెప్పడం శుద్ధ దండగ.

క్షణాల్లో ఆమె ఓ నిర్ణయానికి రాగలిగింది.

''సో.. ఇప్పుడు ఆ అమ్మాయి కంటే నేను ఎక్కువ డబ్బు తీసుకురాగలిగితే నువ్వు నావాడివ వుతావు అంతేనా అని నేనడగను. నువ్వు చెప్పి నంత డబ్బు ఇప్పుడు నా దగ్గర లేకపోయినా భవి ష్యత్‌లో అంతకు రెట్టింపు సంపాదిస్తాను. ఇన్‌స్టాల్ మెంట్స్‌లో అయినా నీ కట్నం డబ్బు నీకిచ్చే స్తాను. నన్ను పెళ్లి చేసుకో అనీ అనను. డబ్బు కున్న విలువ గురించి ఇంతగా తెలిసిన వాడివి, ప్రేమ దోమ అంటూ నన్నెం దుకు కలిశావ్? అని కూడా నిలదీ యను. కనీసం ఇప్పటికైనా నాన్చ కుండా విషయం తేల్చావ్. అందుకు థాంక్స్. డబ్బే సర్వస్వం అనుకుంటూ డబ్బునే ప్రేమించే నీలాంటి వాడితో ప్రేమ, పెళ్లి వరకూ దారితీయకుం డానే పటాపంచలైనందుకు చాలా చాలా సంతోషిస్తున్నాను. ఇక నుంచీ నీ దారి నీదీ. నా దారి నాది'' చెప్పి అతన్ని అక్కడే వదిలేసి ఒంటరిగా ముందుకు కదిలిందామె.